

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 278 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 04, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# రాజకీయాలు.. రాటుదేలుతున్నాయి







ప్రజాస్వామ్యవద్దంగా ప్రభుత్వాలు ఎన్నుకోబడుతున్నాయా

ఎరువుల కొరతకు కారకులు ఎవరు

రాజకీయ నాయకుల భవిష్యత్తుపై జోస్యం పలుకుతున్న ఎమ్మెల్సీ మల్లన్న

ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న ఘాటు వాక్యాలు

పల్లా వర్సెస్ పోచంపల్లి అంటూ సోషల్ మీడియాలో కబుర్లు

సీఎం రేవంత్ రెడ్డిని బదనాం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతులను తాగించి సీఎంను తిట్టిస్తున్నారని మీడియాలో క్లారిటీగా కనిపిస్తుంది

భిన్నమైన రాజకీయ కోణాలు ప్రజల్ని పరేషాన్ చేస్తున్నాయి

ఒక రాష్ట్ర సీఎంను పట్టుకొని అన్నేసి పరభాష పదాలు మాట్లాడొచ్చా

వికలాంగుల కోసం ఈ నెల 9న మోగనున్న ఎంకేఎం దండోరా

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

రాజకీయాలు రాటుతేలిపోయి దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన విమర్శలు చేస్తూ స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోతూ రాజకీయాల ఉనికి ఉన్నపాటుగా దెబ్బతింటుందని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పడ్డ ఎరువుల కొరత ప్రతి నియోజకవర్గంలోని రాజకీయ నాయకులు ప్రభుత్వం, ప్రతిపక్షాలతో సంబంధం లేకుండా బాధ్యత తీసుకోవాల్సిఉంటుండగా ఎరువుల కొరతపై సీఎంను ఒక్కరినే బాధ్యున్ని చేస్తూ తప్పించుకుంటున్న అధికారులు నాయకులను చూస్తుంటే రాజకీయ దుర్బుద్ధి ఎంత దుభారాగా తయారైందో అర్థమయిపోతుందన్నారు. ఒకవైపు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకులపై చేస్తున్న వరుస విమర్శల వల్ల భీఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతుందని రాజకీయ నాయకులు భావిస్తున్నప్పటికీ కవిత విమర్శల వల్ల బీఆర్ఎస్ పార్టీ ఉనికికి ఏ మాత్రం ప్రభావం చూపదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కవితను సస్పెండ్ చేశాక విమర్శల వేడి పెరిగిపోయి కుటుంబ సభ్యులను చూడకుండా వరుస విమర్శలతో చిలరేగిపోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేసి చాలా పొరపాటు చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీపై గతంలో టికెట్లు ఆశించి భంగపడిన నాయకులందరూ విపరీతంగా దూషించినప్పటికిని వాళ్లందరిపై సాధారణ చర్యలు చేపట్టిన గులాబీ పార్టీ నేతలు 20 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి అనర్గలమైన సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి కూతురుని ఏకాకిని చేసి సస్పెండ్ చేయడం సరైనది కాదన్నారు. కుటుంబం అన్నాక గొడవలు రాజకీయమన్నాక విమర్శలు సహజమని తెలియజేస్తూ పార్టీ పరంగా నష్టం జరగకుండా సంయమనం పాటించి అందరూ

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత

తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం

గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు

మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం

అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

మహబూబ్ నగర్, సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):

ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే..

- మిగతా 3లో..

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి

పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం

పేదలందరికి సన్నబియ్యం సరఫరా

బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?

లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు

కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు

వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి

4



## హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

గతంలోనే తాను ఈ విషయం చెప్పా

ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు

పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్

2



## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది

నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు

కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి

గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త

రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్‌రావు

మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# రాజకీయాలు రాటుదేలుతున్నాయి

మొదటి పేజీ తరువాయి

సర్దుకుంటే సరిపోయేదన్నారు.ఎమ్మెల్సీ కవితను బిజెపి నేతలు ఉసిగొల్పుతున్నారని కొంతమంది రాజకీయ నాయకులు భావిస్తూ ఉంటుండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ కవితను అస్త్రంగా ఉపయోగించుకొని బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పించే కుట్రలు పన్నుతున్నారని రాజకీయ నాయకులు భావిస్తున్నారన్నారు.ఒకవైపు యూరియా కొరత తెలంగాణ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుండగా మరోవైపు గెరువు లేకుండా కురిసిన వర్షం తెలంగాణలోని కొన్ని జిల్లాలను దిక్కు లేకుండా చేసిందన్నారు.అలాంటి సందర్భంలో అసెంబ్లీలో రగిల్చబడిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వాదనల లొల్లి తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను ఉక్కిరిబిక్కిరి చేస్తుందన్నారు.ప్రతిపక్షాలు సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని ఎరువుల కేంద్రాల వద్ద సామాన్య వ్యక్తులతో సామాన్య రైతులతో పరభాష పదజాలాలను ఉపయోగించే విధంగా నేరుగా తిట్టిస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారన్నారని తెలంగాణ సమాజం పసిగడుతూ ఉందన్నారు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకొని ఇన్నేసి బూతులు మాట్లాడుతున్నా! ఒక్కడుంటే ఒక్క నాయకుడు స్పందించకపోవడం సిగ్గు కరంగా భావించాలన్నారు.అసలు కైతే ఎరువుల కొరత బాధ్యతలు స్థానిక రాజకీయ నాయకులతో పాటు స్థానిక అధికారులు జిల్లా యంత్రాంగం చూసుకోవాల్సింది పోయి నేరుగా సీఎం రేవంత్ రెడ్డిని తిట్టిస్తుండడం రాజకీయ పబ్బం గడుపుకోవడమేనన్నారు.రాజకీయ పార్టీలలో వర్గ విభేదాలు పెరిగిపోయి గ్రూపులుగా విభాగింపబడి ప్రజాసేవకు అంతరాయాలు కల్పిస్తూ రాజకీయాల్లో ప్రజలకు గడ్డు కాలాలను చూపిస్తున్నారన్నారు.ప్రభుత్వ పక్షమైన ప్రతిపక్షమైన ఒకరినొకరు నేరుగా ఎదుర్కోవాలి గాని వెన్నుపోటు రాజకీయాలకు తెరలేపుతూ కుటుంబ సభ్యులను హీనంగా మాట్లాడే దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుండడం ససేమీరా సరైంది కాదన్నారు.రాజకీయ వేడి ఈ విధంగా ఉంటే కరువు కాలంలో జాడా పత్తాలేని బిజెపి నాయకులను చూసి తెలంగాణ ప్రజలు విస్తుపోతున్నారన్నారు.మొద్దు నిద్రలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రజలు అల్లాడుతూ చనిపోతుంటే ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతుందన్నారు.రైతులను తాగించి మరీ తిట్టిస్తున్నట్లుగా మీడియా పాయింట్స్ వద్ద క్లారిటీగా కనిపిస్తున్నాయన్నారు.యూరియా పంపకాల కేంద్రాల కాడ బారులు తీరుతున్న జనాన్ని చూసి రైతులను చూసి రాజకీయ నాయకులు పత్తాకు కనిపించడం లేదన్నారు.రాజకీయ నాయకులు ఒకరినొకరు విమర్శించుకోవడం వేరు ప్రజలతో రైతులతో తిట్టించడం వేరంటూ నేడు కొనసాగుతున్న బూతు పురాణం ఎవరిపై ఎలాంటి ప్రయోగాలు చేస్తున్నారో తెలంగాణ సమాజం పసిగట్టాలన్నారు.రాజకీయంగా ఎదుర్కోవడం వేరు వ్యతిరేకతను ప్రదర్శించడం వేరు రాజకీయంతో సంబంధంలేని కుటుంబ సభ్యులను దూషింపజేసే విధంగా కుట్రలు పన్నడం వేరని వీటిని అన్నింటిని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు.బిజెపి నేతలు వ్యాపారాలతో పాకులాడుతున్నారే తప్ప ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేద్దామని ఆలోచన మచ్చుకు కానరావడం లేదన్నారు.ఎంపీ ఈటెల రాజేందర్ మినహా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే నాయకులు బిజెపిలో కొరబడ్డారన్నారు.మరోవైపు 42 శాతం బీసీ రిజర్వేషన్ పై తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకపోవడంతో బీసీ నేతలంతా ఐక్య ఉద్యమాన్ని లేవనెత్తుతూ ప్రభుత్వంపై వ్యతిరేక పోరాటాన్ని కొనసాగిస్తున్నారన్నారు.దానికి తోడు ఈ నెల 9న వికలాంగుల హక్కుల కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టబోతున్న ఉద్యమ పోరు తెలంగాణ ప్రభుత్వానికి మరో తలనొప్పిగా తయారైందన్నారు.వికలాంగుల సంక్షేమం కోసం దండోరా మోగడమే తరువాయిగా మారిపోగా వికలాంగుల దీనస్థితి పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శించడం రానున్న కాలంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తేల్చి చెప్పారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పోరాడిన విధానాన్నే మళ్లీ తలపింప చేస్తూ నేడు సీఎం రేవంత్ రెడ్డితో వికలాంగుల బలోపేతం కోరుకు పోరుకు సిద్ధమవుతున్నారన్నారు.బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఓటమి నుంచి తేరుకొని అంతర్మదనంలో భాగంగా తప్పులను సవరించుకుంటూ గులాబీ బాస్ ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాలను బలోపేతం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిర్విరామమైన పోరాటాలను చేస్తూ ఉంటుండగా కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆధారపడి ప్రభుత్వ ఏసీ వాహనాలలో తిరుగుతూ సొంత ముఖ్యమంత్రిపై జరుగుతున్న విమర్శలకు కనీసం సమాధానం చెప్పలేని దుస్థితిలో పడిపోయారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భిన్నమైన నాయకుల దృఢత్వాన్ని పరిశీలిస్తుండగా మాజీ సీఎం కేసీఆర్ మొదటి వరుసలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రెండవ వరుసలో కొనసాగుతున్నరన్నారు.ఇరువురు నేతలు ఎంతటి కష్టకాలంనైనా ఎంతటి గడ్డు కాలాలనైనా ఎంతటి విమర్శల కాలాలనైనా ఎంతటి అపాయకరమైన కాలాలనైనా స్వశక్తితో ఎదుర్కొంటూ సమాజంలో తలెత్తుకు తిరగ్గల శక్తివంతమైన నాయకులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు.ఇంచుమించు రాజకీయాలకు దూరంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి పాలించుకోండంటూ అన్ని పార్టీల యువనాయకత్వానికి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పగించిన మాజీ సీఎం కేసీఆర్ ను పార్టీలకు అతీతంగా గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం అన్ని పార్టీలపై ఉందని గుర్తుకు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ప్రధాన నేతల మధ్య జరుగుతున్న వైరుధ్యం రాజకీయంగా ఎత్తుపల్లాలను సృష్టింపజేస్తూ రాజకీయ గడ్డుకాలాన్ని ప్రజలకు రుద్దుతుందన్నారు అందులో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి కేటీఆర్ ప్రధాన నేతలుగా ఉంటున్నారన్నారు.తెలంగాణలో హోరాహోరీగా సాగుతున్న రాజకీయ విమర్శల వేడికి తెరదింపి ప్రజాసేవ కోసం పాటుపడాలని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాల్లో ఏర్పడిన గడ్డుకాలాన్ని త్వరితగతిన సవరించుకోవాలని అన్ని పార్టీల నాయకులకు హెచ్చరించారు. రాజకీయాల పట్ల నాయకులు సఖ్యతతో మెలగాలని తద్వారా ప్రజలకు వీలైనంత అందుబాటులో ఉంటూ సేవలు అందించే అవకాశాలు మెండుగా దక్కుతాయన్నారు.

# బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

**రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది**
**నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు**
**కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి**
**గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త**
**రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు**
**మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ–ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు– చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు– కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు– చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు– ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్‌ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

# రెండు దశాబ్దాలు పార్టీ కోసం కష్టపడ్డా

**ఇదా నాకు దక్కిన గౌరవం**
**మీడియా ముందు కవిత ఆవేదన**

హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):

రెండు దశాబ్దాల పాటు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే.. చివరకు తనకు సస్పెన్షన్ దక్కిందంటూ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. వివరణ కూడా కోరకుండా తనపై సస్పెన్షన్ వేటు– వేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తాను పార్టీ కోసం, తెలంగాణ కోసం మాత్రమే కష్టపడ్డానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. బిడ్డను చంకన వేసుకుని వచ్చి తెలంగాణ కోసం కష్టపడడ్డానని అన్నారు. అమ్మకు కూడా దూరంగా ఉండాల్సి రావడం బాధగా ఉందన్నారు. అయితే తాను ఏ పార్టీలో చేరనన్నారు. తనకు ఏ పార్టీతో పనిలేదని కుండ బద్దలు కొట్టారు. జాగృతి కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానన్నారు. పార్టీని హస్తగతం చేసుకోవాలనే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని తాను అనలేదన్నారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన శరీరం బీఆర్ఎస్ అయితే.. తన ఆత్మ జాగృతి అని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు, సంతోష్‌రావు భాగస్వామ్యం మాత్రమే ఉందా? అని అడిగారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్టుగా ప్రచారం చేశాయని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గరకు వెళ్తే గన్‌మెన్లు తనను అడ్డుకున్నట్టు రాయించారన్నారు. లేఖ లీక్ చేసిన వ్యక్తులపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఆమె ప్రశ్నించారు. పార్టీ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన పుట్టింటికి వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తనకు అమ్మ అంటే చాలా ఇష్టమన్నారు. ఆమెను కలవ లేక పోతున్నట్లు కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

**గతంలోనే తాను ఈ విషయం చెప్పా**
**ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు**
**పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి**
**మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్**

హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్) :

రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు– గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు– చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

**సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి**

హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు– వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు– చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు– దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ మూాలు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కుమ్మక్కయ్యాయన్నారు. హరీష్ రావును పక్కన పెట్టుకుని.. నిజాలు మాట్లాడిన తనను బయటకు పంపాంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంతోష్‌కు ధనదాహం ఎక్కువే

**పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు**

హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది. నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వల్లనే అని నవీన్ స్వయంగా చెప్పుకున్నాడు. హరీష్ రావు , సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్ , బీజేపీలతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న.. నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు అంటూ కెసిఆర్‌ను కవిత హెచ్చరించారు.

## నేను ప్రజల వెనకే ఉన్నా

**నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్**

మహబూబ్ నగర్ : భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు– చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు–న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు.

## సంపాదకీయం

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

## బీజింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

బీజింగ్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్): ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు–చేసింది. దీనికి పుతిన్ , కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ–జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ।) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి






అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు–చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు–లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు. కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ– అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు–చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు– రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ మరియు కార్మాగారాల మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘనంగా సన్మానం



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

ఈ రోజు కొడంగల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పరిగిలో సుల్తాన్పూర్ దగ్గర, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య డక్టర్ బి ఆర్ అంబేత్కర్ జాతీయ అవార్డు గ్రహీత కోళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ మరియు కార్మాగారాల మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘనంగా సన్మానం చేసారు. అదేవిధంగా రోస్టర్ విధానంలో మాలలకు జరిగిన అన్యాయం గురించి మరియు ప్రమోషన్ లో ఎస్సీ – ఎస్టీలకు అడెక్వేసి వల్ల జరిగిన అన్యాయం గురించి తెలిపి పలు సమస్యలతో కూడిన మెమోరాండం ఇచ్చారు. భారత రాజ్యాంగ ఫలాలు ఎస్సీ – ఎస్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందకుండా ఉన్నత అధికారులు మోసం చేస్తున్నారని, మరియు జనరల్ రోస్టర్ లో ప్రమోషన్ పొందిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ కోటా కింద లెక్కించి రిజర్వేషన్ లాక్కుంటున్నారని అన్నారు. జిఓ 2 ప్రకారం ఎడెక్వేసీ పూర్తి అయ్యిందని ఎస్సీ,ఎస్టీ రోస్టర్ పోస్టులను క్యారీ ఫార్వార్డ్ చేసి జనరల్ కేటగిరీ అభ్యర్థులకు కేటాయించి కళ్ళముందు ఎస్సీ ఎస్టీ హక్కులు లాక్కుంటున్నారు. అదే జిఓ 5 ప్రకారం ఎస్సీ – ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇన్ ఎడెక్వేసీ ద్వారా ఎవరి వాటా వారికి ఇవ్వాలని, అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రిజర్వేషన్లలో, ప్రమోషన్లలో ఎస్సీ ఎస్టీలకు జరిగే అన్యాయం గురించి వివరంగా చెప్పి మళ్ళీ వచ్చే ప్రమోషన్లలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా జీవో ఇప్పించాలని తెలియజేసారు, ఇట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని మంత్రి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు శివరాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆర్. రాములు, కోళ్ల యాదయ్య సుల్తాన్పూర్ శ్రీనివాస్, పాలేపల్లి నర్సింలు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు లాల్ కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయుబ్, మంచనపల్లి మాజీ ఎంపిటిసి బి లక్ష్మయ్య, జాఫర్ పల్లి మాజీ సర్పంచ్ అనిత యాదయ్య, అంబేద్కర్ విజ్ఞాన వేదిక నియోజకవర్గం అధ్యక్షులు ఉపాధ్యాయులు నర్సింలు, జిల్లా నాయకులు సునందం, శ్రీశైలం మరియు సుల్తాన్పూర్ బేగారి శీను, కొత్తూరు శ్రీను, ప్రదీప్ కుమార్ రెడ్డి, మాదారం యాదయ్య, వివిధ గ్రామాల మాల మహానాడు నాయకులు మరియు అంబేద్కర్ విజ్ఞాన వేదిక సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ విదిలిన బాణం కవిత

**పిసిస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**



కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ–పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు–యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

**ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు**

**మీడియాతో మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్) :**

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు





**కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం**
**ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి**
**పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం**
**పేదలందరికి సన్నబియ్యం సరఫరా**
**బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?**
**లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు**
**కత్తులతో ఒకరినొకరు పొడుచుకుంటున్నారు**
**వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది**
**ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**

హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు-.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు- దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు-కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టు-కుంటు-న్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు. బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్???ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు- అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డాక్టర్ పుల్లా శ్రీనివాసులు సన్మానించిన ఎంకేఎం

**6వ సారికేయూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘంలో జనరల్ సెక్రటరీగా గెలుపొందారు.**
**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానించడం ప్రత్యేకత.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్జీవోస్ ఉద్యోగిగా పనిచేస్తూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం ఎన్నికలలో 6వ సారిగా గెలుపొందిన డాక్టర్ పుల్లా శ్రీనివాసును పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం తన స్వగృహానికి విచ్చేసి సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తెలియజేశారు. పద్మశ్రీ మందకృష్ణ లాంటి మహానేత తన సన్మానించడం గర్వంగా ఉందని తెలుపుతూ ఉద్యోగ సంఘాల సమస్యలను బాధ్యతగా తీసుకొని తగిన న్యాయం చేయడం కోసం ఏకగ్రీవంగా ఎస్సీ ఎస్టీ జనరల్ సెక్రటరీ బాద్యతలను అప్పగించిన సంఘం బాధ్యులకు సహకారం అందిస్తూ రుణపడి ఉండటమే కాకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఆరవసారి గెలుపొందిన డాక్టర్ శ్రీనివాసును ప్రత్యేకంగా అభినందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల సంక్షేమం కోసం తను ప్రారంబించి పోరాడుతున్న వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సంక్షేమం కోసం తలపెడుతున్న ఉద్యమంలో పాలి భాగస్తులై వికలాంగుల సమాజానికి దోహదపడాలని డాక్టర్ శ్రీనివాస్ కు సూచించినట్లు సమాచారం.పద్మశ్రీ ఎంకేఎం సూచనలను పూజా తప్పకుండా పాటిస్తానని పిఎస్ హామీ ఇచ్చారు.



# కాకతీయ విశ్వవిద్యాలయం కీర్తిపతాకను క్రీడలలో ఎగురవేయాలి

**వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి**

**హన్మకొండ జై భీమ్ న్యూస్**

విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య అధ్యక్షతన జరిగిన “ఫిజికల్ డైరెక్టర్స్ మీట్ %-% 2025” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలల వ్యాయామ అధ్యాపకులు సమన్వయంతో పని చేయాలి. క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన వనరులను నిబంధనల ప్రకారం కేటాయిస్తాము. విశ్వవిద్యాలయం క్రీడా రంగంలో ప్రతిష్ఠ పెరిగేలా చర్యలు తీసుకుంటాం. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రతి ఒక్కరి అభిప్రాయాలు, సలహాలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి టాలెంట్‌ను అభివృద్ధి పరచాలి. సౌకర్యాలను మెరుగుపరచడం, వార్షికంగా మూడు ప్రధాన సమావేశాలు నిర్వహించడం, స్పోర్ట్స్ బోర్డు మీటింగ్, బడ్జెట్ మీటింగ్, వార్షిక ప్రణాళిక సమావేశం వంటి చర్యలు తీసుకోవాలి అన్నారు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ నిధుల కొరత ఉన్నా, స్పోర్ట్స్ కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించాలి. దశలవారిగా సమస్యలు పరిష్కరించేందుకు యూనివర్సిటీ కృషి చేస్తోంది అని తెలిపారు. కాంపస్ కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు స్పోర్ట్స్ బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ టి. మనోహర్ మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే కావడంతో, వారిలో ఉన్న క్రీడా ఆసక్తిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. సమన్వయంతో ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు.వివిధ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మౌలిక వసతులు పెంచాలి. స్పోర్ట్స్ ఫండ్ వాడకంలో నిబంధనలు పాటించాలి, వ్యాయామ అధ్యాపకులకు రిసెర్చ్ సూపర్‌వైజర్లుగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ హబీబుద్దీన్, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, డాక్టర్ సోమన్న, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

**హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా**

**హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ- సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

# నాంపల్లి కోర్టుకు నాగార్జున

**హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు-డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు- తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

# 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన

**నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి**

**హైదరాబాద్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**

గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు- తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు- చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు . నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు- చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటు-ందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ- పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు గ్రామాలకు వెళ్లి, జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించాలి

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**




కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎక్కడా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలి. స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు.ఎల్తూరి సాయికుమర్. కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ మాట్లాడుతూ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వెల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరికి వస్తున్న సమయంలో విద్యార్థులు నిరుద్యోగులు మహిళలు అందరూ పల్లె బాట పట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదించాల్సిన అవసరం ఉందని అన్నారు విద్యార్థులకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అంతా ఏకమై వారిని ఎలక్షన్లో బొందపెట్టి ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసి విద్యార్థుల ను నమ్మించి గొంతు కోసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. నిరుద్యోగులకు గత ప్రభుత్వంలో అనేక ఉద్యమాలు చేసి నిరుద్యోగ జేఏసీ ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగులు అందరూ ఓటు వేయాలని ప్రచారం చేసి గద్దనెక్కించుకుంటే ఈరోజు నిరుద్యోగుల గురించి పట్టించుకోకుండా జాబ్ క్యాలెండర్ వెయ్యకుండా దివాలా తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగులకు అండగా నిలవాలని స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క నిరుద్యోగి నిలదీయాల్సిన అవసరం ఉంది. మహిళలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మహిళలకు స్కూటీ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీతో స్కూటీలు ఇస్తాము అని చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు స్కూటీల ఊసే లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ఒక్క మహిళా కన్నా స్కూటీ ఇచ్చిందా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు ప్రతాప్, అజయ్, వెంకటేష్ ,చౌదరి ,శ్రీకాంత్, మహదేవ్ ,టికాజి, రాజు, గణేష్, శివ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి







**మోడల్ స్కూలులో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో నిర్మించే ఇంకుడు గుంతల నిర్మాణ స్థలం, మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్**

జై భీమ్ న్యూస్ హన్మకొండ

ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలోని మురుగు కాలువల ద్వారా వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వ కారణంగా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మోడల్ స్కూల్ సమీపంలో ఇటీవల మంజూరై ఉన్న ఇంకుడు గుంతలను నిర్మించనున్న స్థలాన్ని, మోడల్ స్కూల్లో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను, పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమీపంలో గ్రామంలో నుండి వచ్చే మురుగునీరు, వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించగా వారి ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పనులను మంజూరు చేయగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇబ్బందికరంగా ఉన్న ముళ్ళ కంపలను తొలగించాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మోడల్ స్కూలులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామానికి చెందిన లబ్ధిదారుతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి సామగ్రి వివరాలు, బిల్లులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్షయపాత్ర నుండి వస్తున్న భోజనం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల సంఖ్యతో పాటు భోజనం ఎలా ఉంటుందని, సమయానికి వస్తుందా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం, డీ.ఈ శిరీష, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎం.పీ.డీ.వో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

జై భీమ్ న్యూస్ వరంగల్

వినాయక నిమజ్జనం సందర్బంగా తేదిబీ 05-09-2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి తేదిబీ 07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్.,

వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్బంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్. వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా తేది: అనగా 05-09-2025 మధ్యాహ్నం 12:00 నుండి మరుసటి రోజు తేది: 07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి.

భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు.

1. ములుగు-భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.

2. భూపాలపల్లి-పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి కరుణాపురం- వెంకటాపురం- ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్ ఎక్కి వెళ్ళవలెను.

3. భూపాలపల్లి-పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు- గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.

4. కరీంనగర్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు భారీ వాహనాలు చింతగట్టు వద్ద ఓ.ఆర్.ఆర్ పైకీ వెల్లి యూ -టర్న్ తీసుకొని కరుణాపురం-వెంకటపూర్-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్కి ఎక్కి వెళ్ళవలెను.

5. ఖమ్మం నుండి కరీంనగర్- హైదరాబాద్ వైపు వెళ్ళు భారీ వాహనాలు పున్నేలు క్రాస్ రోడ్, ఐనవోలు ఆర్చ్- వెంకటపూర్- కరుణాపురం మీదుగా వెళ్ళవలెను

6. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం- వెంకటపూర్-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ నుండి ఖమ్మం వెళ్ళవలెను.

7. సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.

8. హైదరాబాద్ నుండి నర్సంపేట వైపు వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం నుండి ఓ.ఆర్.ఆర్ మీదికి వచ్చి ఆరెపల్లి వద్ద దిగీ కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు-గొర్రెకుంట మీదుగా వెళ్ళవలెను.

9. నర్సంపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్లు భారీ వాహనాలు గొర్రెకుంట- జాన్పీరిలు- రెడ్డిపాలెం-కొత్తపేట -ఓ.ఆర్.ఆర్ మీదుగా వెళ్ళవలెను.

వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు

10. ములుగు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కె.యు.సి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.

11. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

12. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.

13. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

14. ఖాజీపేట నుండి వరంగల్ వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, కే.యూ.సి జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, ఎం. జి.ఎం, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ మీదుగా వెళ్ళవలెను.

15. వరంగల్ వైపు నుండి ఖాజీపేట వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు వెంకట్రామ-వరంగల్ బస్టాండ్- హెడ్ పోస్టాఫీసు-అండర్ బ్రిడ్జి- పోతన జంక్షన్- జెమిని-ఎం. జి. ఎం - ములుగు రోడ్డు- పెద్దమ్మగడ్డ- కే.యూ.సి జంక్షన్-వడ్డేపల్లి చర్చి- ఫాతిమా జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు:-

16. సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను.

17. శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.

18. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.

19. చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఏనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.

20. నిమజ్జనం రోజున శోభా యాత్ర వెల్లే, మార్గములో, నిమజ్జనం జరిగే ప్రదేశంలో వాహనాలు నిలుపరాదు. ప్రజాలు అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిచగలరు.

## లంబాడీలను ఎస్టీ జాతి నుంచి తొలగించాలని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా స్పందించిన ఆలోజీ నాయక్

**తెల్లం వెంకట్రావు, సోయం బాబురావు పై చర్యలు తీసుకోవాలి - ఆలోజీ నాయక్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్



లంబాడాల (ఎస్టీ) రిజర్వేషన్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంక ట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావుపై వెంటనే చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ క్రీడాకారుడు, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ లీడర్ ఇస్లావత్ ఆలోజీ నాయక్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఆయన మాట్లాడుతూ.. లేని అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి కులాల మధ్య, జాతుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పనికిమాలిన ప్రయత్నాలను మానుకోవాలని, లంబాడా జాతి ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారని, కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి. వారిద్దరి వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని వారిద్దరినీ కాంగ్రెస్ పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బంజారా లంబాడా, సుగాలి జాతులన్నీ ఒక్కటై ఇలాంటి కుట్రలను తిప్పికొట్టాలని ఆలోజీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో రమేష్ నాయక్ వెంకట్ నాయక్ అశోక్ పవర్ సునీల్ నాయక్ చరణ్, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఎల్.ఎల్.బి. పరీక్షలు వాయిదా

**పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల**

హన్మకొండ జై భీమ్ న్యూస్

సెప్టెంబర్ 6వ తేదీ (శనివారం)న జరగాల్సిన కాకతీయ విశ్వవిద్యాలయా ఎల్.ఎల్.బి. (మూడు సంవత్సరాల) కోర్సు రెండవ సెమిస్టర్, మూడవ పేపర్, ఎల్.ఎల్.బి. (ఐదు సంవత్సరాల) కోర్సు ఆరో సెమిస్టర్, మూడవ పేపర్ పరీక్షలు, సెప్టెంబర్ 12వ తేదీ (శుక్రవారం) కి వాయిదా వేస్తున్నట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షల సంబంధిత పరీక్షా కేంద్రాలు, సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవు అని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ zzz1nodnowl|d1df11q చూడవచ్చు అన్నారు.




## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ : సీసీఎల్ఏ లోకేష్ కుమార్

**మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి**

**అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి**

**హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్**





జై భీమ్ న్యూస్ హన్మకొండ

జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి..**

జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 107 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏ.ఓ. గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రోడ్డ ప్రవీణ్

జై భీమ్ న్యూస్ వరంగల్




ఇటీవల జాతీయ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైన్ భాను ఇటీవల వెల్లడించినటువంటి సోషల్ మీడియా కోఆర్డినేటర్లలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంగెం మండలం లోహిత గ్రామానికి చెందిన రోడ్డ ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రోడ్డ ప్రవీణ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించినందుకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ అన్న, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్న కి నా హృదయపూర్వక ధన్యవాదములు. పార్టీ పథకాలను ప్రజలకు చేరవేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ట్రైన్ డ్రైవర్స్ పుస్తకావిష్కరించిన కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లు

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగ పరిశోధక విద్యార్థి డాక్టర్ కిన్నెరా వెంకటేశ్వర్లుచే రాయబడిన పుస్తకం ట్రైన్ డ్రైవర్స్ అనే పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సోషియాలజీ విభాగ అధిపతి డాక్టర్ ఎం.స్వర్ణలత, డాక్టర్ కే. అయిలయ్య పాల్గొన్నారు, ఈ పుస్తకానికి సంపాదకీయం డాక్టర్ కే.అయిలయ్య చేసినట్టుగా డాక్టర్ కిన్నెరా వెంకటేశ్వర్లు తెలిపారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అబినందించారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వసంపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని హసన్పర్తి పెద్ద చెరువులో గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీతో పాటు హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు నిమజ్జనం రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వదిలిన బాణం కవిత

### వీసం సురేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరంగల్

**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు అవినీతి చేసి వచ్చిన డబ్బులను తండ్రి కెసిఆర్ బిడ్డ కవిత అన్న కేటీఆర్ బావ హరీష్ రావు సంతోష్ కుమార్ దోపిడీ చేసి ఇప్పుడు పంపకాల్లో విభేదాలు వచ్చి బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారు .కాళేశ్వరం ప్రాజెక్టులో జైలుకు వెళ్తామని భయంతో రాష్ట్ర ప్రజల మీడియా దృష్టిని మళ్లించడానికి కేసీఆర్ కవిత కలిసి కొత్త డ్రామా ఆడుతున్నారు. టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పుడో శాశ్వతంగా సస్పెండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వారు దోచుకున్న దొంగతనం గురించి ఒకరి మీద ఒకరు బహిరంగ విమర్శలు చేసుకోవడం త్వరలోనే మనం చూస్తాం. త్వరలో కెసిఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం జరుగుతుంది. కవిత వాఖ్యలు కేంద్ర ప్రభుత్వం సిబిఐ సుమోటగా స్వీకరించి వారిని జైలుకి పంపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వీసం సురేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వరంగల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పింగిళి మహిళా కళాశాలలో ఎపికల్ సాఫ్ట్ సొల్యూష్యన్ వారి క్యాంపస్ డ్రైవ్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పింగళి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ వడ్డేపల్లి హనుమకొండ నందు బుధవారం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఎపికల్ సాఫ్ట్ సొల్యూష్యన్ వారిచే క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థినులు గత సంవత్సరంలో లాగా ఈ సంవత్సరము కూడా ఉద్యోగ అవకాశాలలో నైపుణ్యమును కనబరిచి వివిధ కంపెనీల నందు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు. కెరియర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ జె.లకన్ సింగ్ మాట్లాడుతూ కళాశాలలోని అన్ని గ్రూపుల విద్యార్థినులు వారి ఉన్నత భవిష్యత్తు కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా మూడవ సంవత్సరం విద్యార్థినిలకు మూడు దశలలో పరీక్షలు నిర్వహించి హెచ్ఆర్ కోసం ఇద్దరిని, మార్కెటింగ్-ప్లేస్మెంట్ కోసం నలుగురి సెలెక్ట్ చేసుకున్నారు, వీరికి మొదట ఇంటర్నెట్ షిప్ ట్రైనింగ్ ఇచ్చి తదుపరి పూర్తి స్థాయి నియామక పత్రాలు అందచేస్తారాని సీఈఓ ఎపికల్ సాఫ్ట్ సొల్యూష్యన్ నవనీత్ తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఐక్య సి కోఆర్డినేటర్ డా.డి సురేష్ బాబు, రాజ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వినాయక నిమజ్జనం సందర్భంగా తేదిబీ 05-09-2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి తేదిబీ 07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్.,

వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. కావున నగరంలో పెద్ద స్థాయిలో నిమజ్జనానికి విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాను ట్రై సిటి పరిధిలో వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్. వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల్లో భాగంగా తేది: అనగా 05-09-2025 మధ్యాహ్నం 12:00 నుండి మరుసటి రోజు తేది: 07-09-2025 ఉదయం 13:00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయి.

భారీ వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు.

1. ములుగు-భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను.

2. భూపాలపల్లి-పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి కరుణాపురం- వెంకటాపురం- ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్ ఎక్కి వెళ్ళవలెను.

3. భూపాలపల్లి-పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు- గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.

4. కరీంనగర్ నుండి ఖమ్మం వైపు వెళ్ళు భారీ వాహనాలు చింతగట్టు వద్ద ఓ.ఆర్.ఆర్ పైకీ వెళ్లి యూ -టర్న్ తీసుకొని కరుణాపురం-వెంకటపూర్-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ వద్ద ఖమ్మం రోడ్కి ఎక్కి వెళ్ళవలెను.

5. ఖమ్మం నుండి కరీంనగర్- హైదరాబాద్ వైపు వెళ్ళు భారీ వాహనాలు పున్నేలు క్రాస్ రోడ్, ఐనవోలు ఆర్చ్- వెంకటపూర్- కరుణాపురం మీదుగా వెళ్ళవలెను

6. హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం- వెంకటపూర్-ఐనవోలు-పున్నేలు క్రాస్ రోడ్ నుండి ఖమ్మం వెళ్ళవలెను.

7. సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.

8. హైదరాబాద్ నుండి నర్సంపేట వైపు వెళ్లు భారీ వాహనాలు కరుణాపురం నుండి ఓ.ఆర్.ఆర్ మీదికి వచ్చి ఆరెపల్లి వద్ద దిగీ కొత్తపేట-రెడ్డిపాలెం-జాన్పీరిలు-గొర్రెకుంట మీదుగా వెళ్ళవలెను.

9. నర్సంపేట వైపు నుండి హైదరాబాద్ వెళ్లు భారీ వాహనాలు గొర్రెకుంట- జాన్పీరిలు- రెడ్డిపాలెం-కొత్తపేట -ఓ.ఆర్.ఆర్ మీదుగా వెళ్ళవలెను.

వరంగల్ నగరంలో తిరుగు అన్ని రకాల వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు

10. ములుగు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కె.యు.సి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.

11. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

12. హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.

13. వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.

14. ఖాజీపేట నుండి వరంగల్ వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు ఫాతిమా జంక్షన్, వడ్డేపల్లి చర్చి, కే.యూ.సి జంక్షన్, పెద్దమ్మగడ్డ, ములుగు రోడ్డు, ఎం. జి.ఎం, జెమిని, పోతన జంక్షన్, అండర్ బ్రిడ్జి, హెడ్ పోస్టాఫీసు, వరంగల్ బస్టాండ్, వెంకట్రామ మీదుగా వెళ్ళవలెను.

15. వరంగల్ వైపు నుండి ఖాజీపేట వైపు వెళ్ళవలసిన, కార్లు ఇతర చిన్న వాహనాలు వెంకట్రామ-వరంగల్ బస్టాండ్- హెడ్ పోస్టాఫీసు-అండర్ బ్రిడ్జి- పోతన జంక్షన్- జెమిని-ఎం. జి. ఎం - ములుగు రోడ్డు- పెద్దమ్మగడ్డ- కే.యూ.సి జంక్షన్-వడ్డేపల్లి చర్చి- ఫాతిమా జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.

వినాయక నిమజ్జన వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు:-

16. సిద్దేశ్వర గుండములో నిమజ్జనం చేసిన తరువాత వాహనాలు శాయంపేట వైపు వెళ్ళే రోడ్డు ద్వారా వెళ్ళవలెను.

17. శాయంపేట వైపు నుండి వచ్చు వినాయక విగ్రహా వాహనాలు వయా హంటర్ రోడ్, అదాలత్, హన్మకొండ చౌరస్తా మీదుగా ప్రయాణించవలెను.

18. ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.

19. చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసిన వాహనాలు ఏనుమాముల రోడ్ నుండి నర్సంపేట రోడ్ వైపునకు వెళ్ళవలెను.

20. నిమజ్జనం రోజున శోభా యాత్ర వెళ్లే, మార్గములో, నిమజ్జనం జరిగే ప్రదేశంలో వాహనాలు నిలుపరాదు. ప్రజాలు అందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరిచగలరు.

# "తీజ్ పండుగ" ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న - మాజీ మంత్రి ఎర్రబెల్లి





### తెలంగాణ రాష్ట్ర తీజ్ ముగింపు ఉత్సావాలు చివరి దశకు చేరుకున్న సందర్భంగా.!!

**జై భీమ్ న్యూస్ జనగాం**

నేడు పాలకుర్తి నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి తీజ్ పండుగ ముగింపు ఉత్సవాలు రాజీవ్ చౌరస్థా,పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

"మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్:-

బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది'తీజ్ పండుగ'

ఈ మోసపూరిత కాంగ్రెస్ మన లంబాడీ బిడ్డల హక్కులను కాలరాసే కుట్ర పన్నుతుంది దాని పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి

రేవంత్ రెడ్డి ముందు మా లంబాడీ హక్కులకు భంగం కలిగేలా చేస్తున్న మీ నాయకులను సస్పెండ్ చెయ్యి

లంబాడీ లను గుర్తించింది కెసిఆర్ గారు తండాలను గ్రామ పంచాయతీ లు చేసింది కె.సి.ఆర్

రాజధానిలో లంబాడీ బిడ్డలకోసం భూమి కేటాయించింది కె.సి.ఆర్ సేవాలాల్ భవన్ కట్టించి కె.సి.ఆర్

కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని మన హక్కులను కాలరాస్తుంది.

మా లంబాడీ బిడ్డల జోలికి వస్తే తస్మాత్ జాగ్రత్త ఉరికిచ్చి కొడతాం బిడ్డా

పాలకుర్తినియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని తండాలు, గ్రామ పంచాయితీల నుండి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు "గిరిజన , బంజారా" ముఖ్య నాయకులు,మహిళలు,యువజన నాయకులు ,యువతులు భారీ సంఖ్యలో "తీజ్ ముగింపు ఉత్సవ" కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేశారు.

## ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలి

### ఆరోగ్యశాఖ మంత్రికి వినతి

**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

ఆశ వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతి పత్రం అందచేశారు.ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ఈ సందర్భంగా మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలోని అంశాల పై మైముద మాట్లాడారు...వైద్య ఆరోగ్య శాఖలో గత 20 సంత్సరాలుగా ప్రజలకి వైద్య ఆరోగ్య శాఖకి మధ్య వారదులుగా పని చేస్తున్నాము. డిపార్ట్మెంట్, ప్రభుత్వ పథకాల అమలు పనినీ విజయవంతంగా పూర్తి చేస్తున్నాము, రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో ప్రతి ఆశ సుమారుగా 12 గంటలు పని చేస్తున్నారు అయిన ( ఇన్సెంటివ్) తరహాలో పారితోశకం 9750/ మాత్రమే ఇస్తున్నారు. పెరుగుతున్న ధరలకి అనుగుణంగా మాకు జీతలు పెంచడం లేదు పెద్ద జీతాలు తీసుకునే వారికీ డీఏ,ఇఎస్ఐ,పీఎఫ్,లాంటి సౌకర్యాలు ఉన్నాయి.మాకు మాత్రం అటువంటి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రకారం మాకు 18000 జీతం చేయాలని ఈ ప్రభుత్వానికి కోరుతున్నామని మైముద తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ధర్నా శ్రీదేవి, జిల్లా నాయకులు అనిత, నిర్మల, విజయ, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



## అగ్రి హబ్ అంకూర్ సంస్థలకు నాబార్డ్ ఆర్థిక సహాయంతో తొడ్పాటు అందించాలి

### పులుగు లతారెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్లో సాంకేతిక శిక్షణను పూర్తి చేసుకున్నాయి. అగ్రి హబ్ 150 అంకూర్ సంస్థలకు నాబార్డ్ ఆర్థిక సహాయంతో తొడ్పాటు అందించాలని అంకూర్ సంస్థలలో ఒక ప్రతినిధి అయినా పులుగు లతారెడ్డి నేచరల్ డైనింగ్, ప్రింటింగ్ సర్టిఫికెట్ అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో నాబార్డ్ డి.జి.ఎం. దీప్తి, వి హబ్ ప్రతినిధి సీత, అగ్రి వర్షటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి. హెచ్ విద్యాసాగర్, అగ్రి హబ్ ఎండీ జి. వెంకటేశ్వర్లు, అగ్రిహబ్ సీఈఓ విజయ్ నడిమిట్టి.వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు ఔత్సహిక పారిశ్రమిక వేత్తలు పాల్గొన్నారు.



# అంబాల యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ వారిచే మహా అన్నప్రసాద వితరణ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ముదిరాజ్ ముద్దుబిడ్డల ఆధ్వర్యంలో శ్రీ మహా గణపతి ఉత్సవాల సందర్భంగా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో కమిటి సభ్యులు ఎస్ శ్రీనివాస్, కే ప్రభాకర్, ఎస్ వేణు, ఎస్ రాజేందర్, జి కుమార్, బి శ్రీధర్, పి సారంగపాణి, బి యాకస్వామి, బి విజయ్, బి క్రాంతి, బి ప్రశాంత్, బి విష్ణు, బి సాగర్ లచే మహా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితికి మొదలుకొని నవ రాత్రులలో కులమతాలకు అతీతంగా అట్టహాసంగా భజనలతో పూజలు చేస్తూ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో గ్రామంలోని యువకులతో పాటు చిన్న పెద్ద అందరూ గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిపారు.




## అంబాల యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ వారిచే మహా అన్నప్రసాద వితరణ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ముదిరాజ్ ముద్దుబిడ్డల ఆధ్వర్యంలో శ్రీ మహా గణపతి ఉత్సవాల సందర్భంగా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో కమిటి సభ్యులు ఎస్ శ్రీనివాస్, కే ప్రభాకర్, ఎస్ వేణు, ఎస్ రాజేందర్, జి కుమార్, బి శ్రీధర్, పి సారంగపాణి, బి యాకస్వామి, బి విజయ్, బి క్రాంతి, బి ప్రశాంత్, బి విష్ణు, బి సాగర్ లచే మహా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితికి మొదలుకొని నవ రాత్రులలో కులమతాలకు అతీతంగా అట్టహాసంగా భజనలతో పూజలు చేస్తూ అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో గ్రామంలోని యువకులతో పాటు చిన్న పెద్ద అందరూ గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిపారు.

## గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి



**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి.బుధవారం ఐనవోలు మండల కేంద్రంలో అద్దంకి సంధ్య రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ పాల్గొన్నారు.యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషకరమని,ఇది మానసిక శక్తితో పాటు సేవా దృక్పథాన్ని అలవరుస్తుందని తెలిపారు. వినాయక చవితి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కాంటెస్టెంట్ పోలేపల్లి బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎండీ రఫీ,మాజీ ఎంపిటిసి ఎండీ పాషా, గ్రామపార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్ గిర్కా రాజు,అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,కాడ్దూరి తిరుపతిరెడ్డి,మడిగే రాజీరెడ్డి,బొల్లెపెల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కొరత తీర్చడంలో విఫలం

**లోకేశ్ తీరుపై మండిపడ్డ అంబటి**

గుంటూరు,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):యూరియా కొరతపై మాజీ మంత్రి అంబంటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేష్ ఒక ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని తయారు చేశాడని ఆయన ఆరోపించారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విజయమ్మను జగన్ అవమానించారంటూ విషప్రచారం చేయించారు. జగన్ వ్యక్తిత్వ హననానికి లోకేష్ పాల్పడుతున్నాడని విమర్శించారు. లోకేష్ కు సొంత దమ్ము లేకపోయినా.. ముఖ్య మంత్రి కొడుకు కాబట్టి రాజకీయం చేస్తున్నాడు. జగన్ సొంత పార్టీ పెట్టి రాజకీయం చేస్తున్నారు. చంద్రబాబును కలవాలంటే లోకేష్ అపాయింట్‌మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. లోకేష్ శని, ఆదివారాలు ఎక్కడికి వెళ్తున్నాడో త్వరలో చెప్తానన్నారు. లోకేష్ సంస్కార హీనుడని.. జూనియర్ ఎన్టీఆర్ తల్లిని తిట్టించాడన్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు భవిష్యత్తులో తనకు పోటీ వస్తాడని లోకేష్ భయపడుతున్నాడు. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కొరతే లేదంటు-న్నారు. గ్రామాల్లో కొచ్చి చూస్తే యూరియా లేక రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారు వాస్తవాలు తెలుస్తాయన్నారు.జగన్ పిలుపుమేరకు ఈనెల తొమ్మిదిన రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయాల ముందు యూరియా కొరతపై నిరసన తెలుపుతామన్నారు అంబంటి.

## చైనా రక్షణ పాటవ ప్రదర్శన

**పుతిన్ సహా ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరు**

**బీజింగ్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్):**

చైనా మరోమారు తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. తియాన్మెన్ స్క్వేర్ వేదికగా ఏర్పాటు చేసిన సైనిక బలాన్ని ప్రపంచదేశాలు వీక్షించేలా చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ లాంటి వారు పాల్గొనడం విశేషం. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా-యుద్ధమా, చర్చలా-ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు-చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక తియాననృమెన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. దీనిని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. జిన్‌పింగ్‌తో పాటు- ఇందులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా నాయకుడు కిమ్‌జోంగ్ ఉన్ గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా.. లేదా..? అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ అన్నారు. ఈ తరుణంలో జిన్‌పింగ్ నుంచి స్పందన వచ్చింది. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమంలో చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ హాజరయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.


## నా ఆరోగ్యం బాగానే ఉంది..

**పుకార్లను నమ్మకండి..**

**మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్**

**న్యూయార్క్,సెప్టెంబర్3(జై భీమ్ న్యూస్) :**

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.



## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**మంగపేట. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఐపీఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం మంగపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు రిసెప్షన్ సెంటర్ ను పని తీరును పరిశీలించారు రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు గంజాయి వంటి మాదకద్రవ్యాలు నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా గంజాయికి మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సీఐ అనుముల శ్రీనివాస్ మంగపేట ఎస్సై సూరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలల్లో మరమ్మతులు చేయించాలి



**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన యుడైస్ లో పేర్కొన్న పాఠశాలల మరమ్మత్తులకై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాలల స్థితిగతులను యుడైస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో అప్లోడ్ చేసిన మరమ్మత్తులలో ఎలక్ట్రిక్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ మరమ్మతులు వాటి స్థితిగతులను సంబంధిత ఎంపీడీవోలు తనిఖీ నిర్వహించి నివేదికల ఆధారంగా పాఠశాలల మరమ్మతులు చేయించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, వివిధ మండలాల ఎం.ఈ.ఓ లు, మరియు ఎంపీడీవోలు,సెక్టోరల్ అధికారులు విజయ్ కుమార్, సుజన్ తేజ, శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

**ఏసీపీ కాజీపేట్ ప్రశాంత్ రెడ్డి**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గణపతి నిమజ్జనం ఏర్పాట్లను ఏసీపీ కాజిపేట్ ప్రశాంత్ రెడ్డి స్థానిక మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, సిబ్బందితో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు అయినా రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, శానిటేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి సల్ల చెరువును సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి కొన్ని విలువైన సూచనలు చేయడం జరిగింది. అవి వన్ వే ట్రాఫిక్, లైటింగ్, సీసీటీవీ ఏర్పాట్లు, లోతు ప్రదేశాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు, ప్రథమ చికిత్స విభాగం, రోడ్డు కు ఇరువైపులా బారికేడ్, అదనపు జేసీబీ, క్రేన్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని భక్తులను నిమజ్జనం దృష్టిలో ఉంచుకుని ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని అన్ని విభాగాలు సమిష్టిగా పనిచేసి నిమజ్జనం ప్రశాంతంగా జరపాలని సూచించడం జరిగింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు





**రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య**

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్ఎస్ఎంబి29' (వర్కింగ్ -టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సందర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్-ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు-, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు- ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

# సుదీప్....మార్క్ సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. సినిమా -టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మార్క్' సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.మార్క్' సినిమా -టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇం-టె-న్స్ లుక్ లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే -టైటిల్ 'మార్క్' ఉండబోతోంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ -టైనర్ గా రూపొందుతున్న 'మార్క్' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



# వస్తాను..ఎలా అన్నది చెప్పను

**మంత్రి నిమ్మల కూతురు పెళ్లికి ఆహ్వానంపై బాలకృష్ణ**

త్వరలో ఏపీలో మంత్రి, పాలకొల్లు శాసన సభ్యుడు నిమ్మల రామనాయడు కుమార్తె వివాహం జరగనుంది. ఈ క్రమంలో ఆయన నందమూరి బాలకృష్ణను వివాహానికి ఆహ్వానించారు. దీంతో ఆయన ఆసక్తికరంగా స్పందించారు. వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. ఈ విషయాన్ని రామానాయుడు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ మేరకు బాలకృష్ణను ఆహ్వానిస్తున్న వీడియో సైతం షేర్ చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ గారు ను కలిసి పాలకొల్లులో ఈనెల 24వ తేదీన జరగబోయే నా కుమార్తె శ్రీజ వివాహ శుభలేఖ అందజేసి రమ్మని ఆహ్వానించగా వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. మరియు ప్రముఖ చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను గారు ను కూడా రమ్మని ఆహ్వానించడం జరిగింది అని రామానాయుడు పేర్కొన్నారు.





# మళ్లీ నటించాలనే ఉంది

**గోవా బ్యూటీ ఇలియానా**

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం

**హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్స్ పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్. ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు.అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉందంటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.

